ప్రజాజ్యోతి
ఆదివారం 26 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# గ్రామీణ ఆరోగ్య సేవలకు మరింత బలం

- అంబారిపేటలో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కథలాపూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 2

# మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

2

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**బీర్ పూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

# హెచ్ పీ వీ వ్యాక్సిన్ లక్ష్యం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

- టీబీ, ఎన్ సీ డీ పరీక్షలు ప్రణాళిక ప్రకారం చేయాలి
- పీ హెచ్ సీ, అంగన్వాడీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- చైల్డ్ సేఫ్టీ వీక్ ను పకడ్బందీగా నిర్వహించాలి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -25 (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సినేషన్, టీబీ నిర్ధారణ, ఎన్ సీ డీ పరీక్షలు, అంగన్వాడి, పీ హెచ్ సీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాలు చైల్డ్ సేఫ్టీ వీక్, ఎంటీపీ ఆక్ట్ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో 2

# రైతులకు అండగా ప్రభుత్వం

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** 2

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు.



# ప్రజా పాలనలో అభివృద్ధి


**ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 25: (ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, గత పాలకుల నిర్లక్ష్యమే పట్టణానికి శాపంగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2

**రోహన్ ఆసుపత్రిలో అమ్మాయి జన్మిస్తే**

# ఉచిత వైద్య సేవలు

**డాక్టర్ యనమల శ్రీదేవి – డాక్టర్ నరేష్**



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
శనివారం రోహన్ ఆస్పత్రిలోని ర్వహించిన వేదు కలకు ముఖ్య అతిథిగా అదనపు జిల్లా సెషన్ జడ్జి ఏ నీరణ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడు తూ రోహాన్ హాస్పిటల్ ఫెర్టిలిటీ సెంటర్ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2

## గ్రామీణ ఆరోగ్య సేవలకు మరింత బలం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంబారిపేటలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం సమీప గ్రామాల ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని, అందరూ దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య సేవలతో పాటు ప్రసూతి సేవలు, టీకాలు, ప్రాథమిక చికిత్సలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామస్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పీ.హెచ్.సి ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన వైద్య సదుపాయాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేంద్రంలో సిబ్బంది, మందులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జీవాకర్ రెడ్డి, సుజాత, జైపాల్ రెడ్డి, రచన, రమేష్, శంకర్,నాగరాజు, అజీమ్, , , అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని కనుకుల, రాముని పల్లి, మంచిరామి, తొగరాయి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా కనుకుల పిఎసిఎస్సి అఫీషియల్ పర్సనల్ ఇంచార్జ్ అహ్మద్ అలీ , సహకార సంఘం సీఈఓ బొంగోని దేవేందర్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల ధాన్యాన్ని ఎలాంటి గింజ కటింగులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని బాగా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. గతంలో 15-20 కిలోల వరకు గింజ కటింగులు చేసి రైతులను నష్టపరిచారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా గత రెండున్నర సంవత్సరాల్లో ఐదు పంటల కొనుగోళ్లు ఎలాంటి కోతలు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రైతులు నమ్మకంతో కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కవిత కుమార్, ఉప్పు లక్ష్మి, స్రవంతి సతీష్, అనసూర్య రాజమల్లు ప్రకాష్ రావు, రాములు, రైతులు పాల్గొన్నారు.

# హెచ్ పీ వీ వ్యాక్సిన్ లక్ష్యం పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్ల, ఏరియా ఆసుపత్రి వేములవాడ, ఇతర అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తి చేయాలని, అంగన్వాడీల సహాయంతో బాలికలకు వ్యాక్సిన్ వేయాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్* లో భాగంగా 100 రోజుల కార్యాచరణ కింద జిల్లాలోని 42 గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఇప్పటి వరకు 24 గ్రామాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశారని, మిగతా గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం



పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. టీబీ కేసులు నమోదయ్యే గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రత్యేకంగా చేయించాలని, టీబీ బాధితులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మందులు ఇవ్వాలని పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**భవన నిర్మాణ పనులు వేగం పెంచాలి**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ భవనాలు అంగన్వాడీల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనుల్లో వేగం పెంచి జూన్ లోగా పూర్తి చేయాలని సూచించారు. డీసీ హెచ్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీ హెచ్ సీ లో ఓపీ నమోదు, ఇన్ పేషెంట్ ఇతర అంశాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఎంటీపీ యాక్ట్ పై వైద్యులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు *చైల్డ్ సేఫ్టీ వీక్* ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించాలని, షెడ్యూల్ కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ, సంక్షేమ శాఖ పథకాలు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. *మిషన్ వాత్సల్య* పై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అవగాహన కల్పించి అర్హులైన వారి వివరాలు సేకరించి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిన ఆర్ఓ ప్లాంట్లు బిగించి వినియోగంలోకి తీసుకురావాలని, ప్లేయింగ్ మెటీరియల్ పిల్లలు ఆడుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, డీసీ హెచ్ ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణిరాకేష్‌తో పాటు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లలో కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. ఒక్క 12వ వార్డులోనే గతంలో రూ.60 లక్షల పనులు చేపట్టగా, ప్రస్తుతం రూ.98 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. 100 శాతం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, రూ .500కే గ్యాస్, జీరో కరెంట్ బిల్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు వంటి చర్యలతో పేదలను ఆదుకుంటున్నామని చెప్పారు. అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామని తెలిపారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, త్వరలో భీమా పథకాన్ని కూడా ప్రవేశపెడతామని పేర్కొన్నారు.

సాధారణ మరణాలకు రూ.2 లక్షలు, ప్రమాద మరణాలకు రూ.10 లక్షల పరిహారం అందిస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల పాలనలో పట్టణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. గత ప్రభుత్వం చేయని పనులను తాము తక్కువ కాలంలోనే చేసి చూపిస్తున్నామని అన్నారు. సుల్తానాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచేందుకు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

### మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు
## కేంద్రాలను ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కీలక

**వ్యాఖ్యలు చేశారు:**

• బోనస్ మరియు పంట మార్పిడి: సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తోందని తెలిపారు. రైతులు దొడ్డు రకం వడ్ల కంటే, డిమాండ్ ఉన్న ఇతర పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.

• ప్రభుత్వంలో భాగస్వామ్యం: ప్రభుత్వం అంటే కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కాదని, రైతులు మరియు ప్రజలు కూడా భాగమేనని పేర్కొన్నారు.

• కేంద్రం తీరుపై విమర్శలు: కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నలకు రూ. 2400 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుందని, దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 800 నష్టాన్ని భరించాల్సి వస్తోందని అన్నారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

• ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, పెట్టుబడి సాయం కింద రెండో విడత రైతుబంధు నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు.

• రోళ్లవాగు ప్రాజెక్టు: రోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

• శాస్త్రవేత్తల సలహాలు: 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నూతన సాంకేతికతను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ సభ్యులు ముప్పాళ్ళ రామచంద్రరావు, ఎంపీడీవో భీమేశ్, తహసీల్దార్ (ఎమ్మార్వో) సుజాత, సర్పంచ్ హరీష్, మాజీ పాక్స్ చైర్మన్ నవీన్ రావు, నారపాక రమేష్, రవి, బీర్పూర్ ఆలయ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచులు సుశీన్, రాజకుమార్, లక్ష్మణ్, శేఖర్, శ్రీనివాస్, సతీష్, సురేందర్, సాగర్, ఏపీఎం, వివిధ శాఖల అధికారులు, ఉపసర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రోహన్ ఆసుపత్రిలో అమ్మాయి జన్మిస్తే ఉచిత వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

25వ వసంతం లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఒక సంవత్సరం పాటు హాస్పిటల్లో అమ్మాయి జన్మిస్తే నార్మల్ డెలివరీ అయిన ఆపరేషన్ అయిన "దేవి పుత్రిక పేరుతోఉచిత వైద్య సేవలు అందిస్తున్న రోహన్ హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ య నమల్ల శ్రీదేవి, డాక్టర్ యనమల్ల నరేష్‌లను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ లోని మరిన్ని ఆస్పత్రులు ఇలాం టి పథకాను ప్రారం భించాలని. ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న తరుణంలో ఆస్పత్రులలో బిజినేస్ పెంచుకోవడానికి వైద్య సేవలతో 10 నుంచి 20 శాతం రాయితీలు ఇస్తారు అన్ని గుర్తుచేశారు. ఆడపిల్ల పుట్టింది అని చెప్పగానే ఇప్పటికి అసంతృప్తి వ్యక్తపరుస్తూనే ఉన్న వాళ్ళని ఇంకా చూస్తున్నామని చివరికి అమ్మాయి పుడితే దాని కి కారణం స్త్రీలు అనే భావం ఇంకా సమాజం లో ఉందని అది పోవాలని పేర్కొన్నారు. బందుకు గాను మన మనమందరం ఆ నగారాన కల్పించాలని కోరారు. సామాజిక బాధ్యతగా వాళ్ళని ఆదరించిన పేషంట్లకు ఆడబిడ్డ పుడితే డెలివరి ఖర్చు భరించేందుకు రోహన్ హాస్పిటల్ ముందుకు రావడం అభినందనీయమని, అందరూ ఈ బవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. గౌరవ అతిథిగా బి.ఎన్.రావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.యన్ రావు పాల్గొని మాట్లాడు తూ ఇలాంటి సేవలు గవర్నమెంట్ పెట్టడం సాధారణం. ఆర్థికంగా కూడా డైరెక్టు ఎఫెక్ట్. ఉండదు. కానీ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నరేష్ రోహన్ హాస్పిటల్ వారు ఇలాంటి కార్యక్రమం ద్వా రా స్త్రీలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి 25వ వార్షికోత్సవం లోకి అడుగుపెడుతున్న సందర్భంగాఇంత మంచి, పెద్ద సర్వీస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. **రోహన్ ఆసుపత్రిలో అమ్మాయి జన్మిస్తే ఉచిత వైద్య సేవలు:** ఆడపిల్ల పట్టింది అని చెప్పగానే ఇప్పటికి బసంతృప్తి వ్యక్తపరుస్తూనే ఉన్న వాళ్ళని ఇంకా చూస్తున్నామని చివరికి అమ్మాయి పుడితే దానికి కారణం స్త్రీలు అనే ఇంకా సమాజంలో ఉందన్నారు. రోహన్ హాస్పిటల్లో అమ్మాయి జన్మిస్తే నార్మల్ డెలివరీ బయిన ఆపరేషన్ అయిన ఉచిత వైద్య సేవలు ఇది నేటి నుండి వచ్చే ఏడాది జూన్ 16,2027 వరకు నిర్వహిస్తాము డాక్టర్ శ్రీదేవి డాక్టర్ నరేష్ తెలిపారు. ఇది హాస్పిటల్ జన్మించే బంగారు తల్లులకు రోహన్ హా స్పి టల్ గత 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరం లో అడుగు పెడు తున్న సందర్భంగా దేవిపు త్రిక" పేరుతో పర్టిలిటీ సెంటల్లో అందిస్తున్న కానుకఅని తెలిపారు. మమ్మల్ని నమ్మకుతో పేషంట్లకు, ఒక మంచి సేవ చేసుకునే అవకాశం కోసం ఎదురుచూ స్తున్న మాకు వచ్చిన ఆలోచనే దేవిపత్రిక అన్నారు

# మలేరియా నిర్మూలన కోసం సమిష్టి కృషి అవసరం

**డీఎంహెచ్‌వో**

**డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి;**ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి అయ్యప్ప స్వామి చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిరిగి జిల్లా ఆసుపత్రి వరకు సాగిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది థీమ్ "మలేరియా నిర్మూలన లక్ష్యంతో ముందుకు సాగుదాం - ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం చేయవలసిందే" అని తెలిపారు. ఈ థీమ్‌ను దృష్టిలో ఉంచుకుని




మలేరియా సహా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

దోమల ద్వారా వ్యాపించే ప్రధాన వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, జికా, మెదడువాపు అని పేర్కొన్నారు.

లక్షణాలు ఇలా ఉంటాయి:

**మలేరియా:** అధిక జ్వరం, చలి, వణుకు, తలనొప్పి, వాంతులు

**డెంగ్యూ:** తీవ్రమైన జ్వరం, కళ్ల వెనుక నొప్పి, కండరాల, కీళ్ల నొప్పులు, దద్దుర్లు

**చికున్‌గున్యా:** జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు


**మెదడువాపు:** జ్వరం, తలనొప్పి, నీరసం, ఫిట్స్

**ఫైలేరియా:** కాళ్లు లేదా ఇతర అవయవాలు వాపు, హైడ్రోసీల్

దోమల నివారణకు తీసుకోవాల్సిన **జాగ్రత్తలు:**

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలిపాడైన పాత్రలు, టైర్లు, కొబ్బరి బోండాలు తొలగించాలినీటి ట్యాంకులు, డ్రమ్ములు మూతలతో కప్పాలిప్రతి మంగళ, శుక్రవారాలను డ్రై డేగా పాటించాలి సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి కట్టాలిపూర్తి దుస్తులు ధరించాలిదోమతెరలు, కిటికీలకు మెష్ వాడాలిగ్రామ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలిప్రతి ఒక్కరి సహకారంతో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంయుక్త, డాక్టర్ మారుతి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# సీతనవమి






**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.** జనక మహారాజు పిల్లలు కలగనందున వశిష్ట మహర్షి ఆదేశానుసారము పుత్రకామిష్టి యాగం చేయగా వైశాఖ మాస శుక్లపక్షం నవమి తిది రోజున యాగం అయిపోయిన తర్వాత వశిష్ట మహర్షి ఆదేశంతో నాగలి తో భూమి దున్నుతుండగా నాగ లి కఱుకు పెట్టే తట్టుకొని నాగలి ఆగిపోగా తీసిచూడగా పసిడి వ ర్ణంతో దేదీప్యమానంగా వెలుగు లు చిందిస్తున్న ఒక ఆడబిడ్డ కని పించింది జనక మహారాజు ఇదే మహా భాగ్యంగా భగవంతుడు ఇచ్చిన వరము గా ఆ పసిపాపను తెచ్చుకొని సంతోషముతో కూతు రుగా పెంచి పెద్ద చేసినారు యుక్త వయసొచ్చిన పిమ్మట జనక మహారాజ్ సీతా స్వయం వరం ఏర్పాటు చేసి స్వయంవరం లో శివధనస్సు విరి చిన వారికి అమ్మాయిని ఇస్తాను ప్రకటించగా విశ్వామిత్ర మహర్షి శిష్యులైన శ్రీ రామచంద్రుడు హరి విల్లు విరిచి సీతాదేవి ని పెండ్లి చేసుకొన్నాడు వైశాఖ మాస శుక్లపక్షం నవమి తిథి రోజున సీతమ్మ పుట్టిన రోజు ను మనము సీతానవమి పండు గ జరుపుకుంటున్నాము సీతామాతను భూమాత కూతు రుగా పూజించుకుంటాము సీతా రాములవారి భార్యగా ఎన్నో కష్ట నష్టాలు ఓర్చుకొని సహనంతో మహా ప్రతివ్రత గా మానవాళికి ఆదర్శమూర్తి గా ఉన్నారు . సీతానవమి రోజున పెళ్లికానివారు దంపతులమధ్య అన్యోన్యత లేని వారు సీతనవమి పూజ జరుపు కుంటారు



వడదెబ్బతో మృతి చెందిన

**కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ**

**చొప్పదండి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందినలింగంపెల్లి నాగరాజు ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా తన కుటుంబాన్ని కాట్నపెల్లి మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత వార్డ్ మెంబర్ కట్టెకోల తార లక్ష్మణ్ శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. మానవత దృక్పథాలతో మనిషికి తలో చెయ్ వేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఇటీవల నమోదైన అధిక ఉష్ణోగ్రతల కారణంగా నాగరాజు వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ సందర్భంగా తార లక్ష్మణ్ మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి తమవంతు సాయంగా ఈ బియ్యం ఇస్తున్నామని, ఈ కుటుంబం ఆర్థికంగ వెనుక బడిన కుటుంబం అని, ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబం ను ఆదుకోవాలని, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా స్పందించి వడదెబ్బ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.

# వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తప్పనిసరి



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి;** జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ (హీట్ వేవ్) కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు, మరణాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సూచించారు.

**ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు:**

మధ్యాహ్నం 11 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దు బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ/టోపీ ధరించి, గొడుగు వాడాలి

తరచుగా నీరు, ORS, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలి తేలికపాటి, లేత రంగు దుస్తులు ధరించాలి పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయకూడదుమద్యం, అధిక కాఫీ, టీ వినియోగం తగ్గించాలి

**వడదెబ్బ లక్షణాలు:**

అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత పెరగడం) తలనొప్పి, తల తిరగడం వాంతులు, అలసట చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.

జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన సౌకర్యాలు, ORS మరియు మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలకు డీఎంహెచ్‌వో సూచించారు.



# మే డే కరపత్ర ఆవిష్కరణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పరిశ్రమ గ్రామం మద్దికుంటలో మే డే సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.1996లో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డులో భవన నిర్మాణ కార్మికుల నుంచి సేకరించిన నిధులను వారి సంక్షేమ పథకాల కోసమే వినియోగించాల్సి ఉండగా, ప్రభుత్వాలు వాటిని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు బాధ్యతలు అప్పగించడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా, కార్మికులకు సరైన సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. మద్దికుంట గ్రామంలోని కార్మికులు, కర్షకులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు కలిసి మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గీస బిక్షపతి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామ ప్రజలు, కార్మికులు, మహిళా సంఘ సభ్యులు దేవయ్య, పిట్ల రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో తస్మాత్ జాగ్రత్త : డాక్టర్ పద్మజ

**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**వడదెబ్బకు గురికాకుండా కార్మికులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పద్మజ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ3 ఏరియాలోని ఓసీపీ2 ఉపరితల గనిలో శనివారం వైద్యఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణతో పాటు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ మాట్లాడుతూ, ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ ప్రమాదం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఉద్యోగులు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాంసాహారం, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ఆరోగ్యానికి మేలని చెప్పారు. అలాగే శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, ఎక్కువగా నీరు తీసుకోవడం వంటి పలు ఆరోగ్య సూచనలు అందించారు. రవీందర్ రెడ్డి, సంపత్ కుమార్, సురేష్, రామిండ్ల మనోహర్, సేఫ్టీ అధికారి ఆసీఫ్ యాసిన్, సంక్షేమ అధికారులు ప్రీతి, కళ్యాణ్ అధికారులు, పాల్గొన్నారు.



**కోనేరుపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**చొప్పదండి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో శనివారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాసు వేణు గోపాల రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గ్యాజంగి రాములు, ఐకేపీ సీసీ పర్ష రాములు, గన్ను నర్సింహా రెడ్డి, మండవ వెంకట రమణ, ఉమెందర్, గోపాల్, వి ఓ ఏ నీలిమ, భారతి, మాజీ సర్పంచ్ తులసమ్మ, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# ఉచితంగా పంపిణీ చేస్తున్న సర్పంచ్

**ఇల్లంతకుంట ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల నర్సక్కపేట గ్రామంలో పేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న సర్పంచ్ భేంద్రం శంకరమ్మ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో నీరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల జైశ్రీరామ్ బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు, నన్ను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుక్కుంటునన్నారు నేను చెప్పిన ప్రతి హామి నెరవేర్చుతానన్నారు, ఈ బియ్యం పంపిణీ సహయ కార్యక్రంలో మాజి సర్పంచ్ ముత్యం.తిరుపతి ,ఉప్పులేటి.ప్రశాంత్ , బద్దం.తిరుపతి రెడ్డి , దయాల.శేఖర్ గారాగటీ.తిరుపతి గార్లు లబ్ధిదారులు, పలుగోన్నారు.





## సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

**శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ స్వామిజీ* *ఆగమనం...***

**రాయికల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** హిందూ సమ్మేళన సమితి రాయికల్ పట్టణ శాఖ 6,వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం ఆరవ వార్డు కౌన్సిలర్ వేముల మౌనికరాము, సమ్మేళన సమితి రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎనగందుల రమేష్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ప్రతీ మహిళామూర్తి మంగళహారతులతో రావాలని మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని, భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూతప్రేత పిశాచాలు, నరదిష్ఠీ తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ రాధామనోహర్ దాస్ స్వామిజీ అనుగ్రహ భాషణం ఉంటుందని, అలాగే ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ రెడ్డి, మహిళావక్త బౌద్ధిక్ వుంటుందని అన్నారు. మంగళవారం అందరు తమ తమ ఇండ్లలో అలుకుచల్లుకుని ఇంటిల్లిపాదు అందరు రావాలని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పట్టణంలోని మహిళా మూర్తులు అందరు మంగళహారతులతో రావాలని, మండలం లో గల శ్రీహనుమాన్ భక్తులు వచ్చి సామూహిక చాలీసా పారాయణం లో పాల్గొనాలని, వచ్చిన భక్తులకు భోజన వ్యవస్థ కలదని వేలాదిగా తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని వారు తెలిపారు. లక్ష్మీకాంతం, సామల్ల సతీష్, వేల్పుల స్వామి యాదవ్, రాజేశం, మహేష్, నరేష్, అశోక్, లక్ష్మీనారాయణ, అరుణ, శంకరమ్మ, మౌనిక, అన్నపూర్ణ, లహరి, అనూజ, రచన, రమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్***



వేములవాడ, ఏప్రిల్, 25 : ప్రజాజ్యోతి. ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

## బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి** )ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం జరగనున్న బాల్య వివాహాన్ని 1098 సమాచారంతో అందడంతో ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ సుజాత ,ఐసిడిఎస్ సిరిసిల్ల సిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ వనిత ,పిసిపిఓ కవిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, సఖి సెంటర్స్ పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకొని బాలిక తల్లిదండ్రుల వివరాలు అడిగిన వారు సహకరించ పోవడంతో తప్పతో పట్టించే సమాచారం ఇచ్చారు. బాలిక చదివిన పాఠశాల మంచి రికార్డ్స్ సేకరించి 24 8 2009లో జన్మకరించారు మైనర్ బాలిక అవడంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రుల కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. తల్లిదండ్రులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

## పోతుగల్ పీహెచ్సీలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహణ




**ముస్తాబాద్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):**ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోతుగల్ పీహెచ్సీలో జిల్లా వైద్యాధికారి రజిత , పోతుగల్ వైద్యాధికారి డాక్టర్ హఫీజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సంపత్ , నహిమ , డెమో ఆఫీసర్ రాజకుమార్ , PHN జ్యోతి , HEO భూమయ్య , మోహన్ , హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ , ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, చెత్తను సక్రమంగా పారవేయడం, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రిపూట దోమజాలాలు ఉపయోగించడం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం వంటి చర్యలు పాటించాలని వివరించారు.అలాగే జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.మలేరియా నిర్మూలనలో ఆరోగ్య సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**రాయికల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ఇటిక్యాల, తాట్లవాయి, ఆలియా నాయక్ తండ గ్రామాలలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేసి, వారికి సరైన ధర అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నీరటి శ్రీనివాస్, ఆకుల మల్లేశం, జ్యోతి సంతోష్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి పాల్గొన్నారు.అలాగే మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, సంఘాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో మండల రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. రైతులు తమ పంటకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ



**మెట్‌పల్లి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం ముందు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం సాగిన పోరాటాలకు ప్రతీకగా మేడేకు విశిష్ట స్థానం ఉందన్నారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం లభించాలని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, ముఖ్యంగా భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో నష్టం కలిగించే అవకాశముందని విమర్శించారు.ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ, మేడే సందేశాన్ని ప్రతి కార్మికుడికి చేరేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే వారి బలం అని, హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు.రామిల్ల రాంబాబు, ఎండి ఉస్మాన్, సమీర్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు గద్దల బాలరాజు, జలంధర్, నాగరాజు, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి;కి గ్రామ కమిటీలు

**పత్తిపాక సర్పంచ్ మందాల శ్రావణి హరీష్**

**ధర్మారం,ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాంధాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు.గ్రామ అభివృద్ధి,పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఈ సమావేశంలో ముఖ్యమైన ఆరు గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాంధాల శ్రావణి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యం గ్రామ స్వరాజ్యం.ప్రతి సమస్యకు స్థానికంగానే పరిష్కారం దొరకాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరం. అందుకే ఈ కమిటీల ద్వారా బాధ్యతలను వికేంద్రీకరిస్తున్నాం" అని తెలిపారు.ఏర్పాటు చేసిన కమిటీలు బాధ్యతలు: 1)పారిశుద్ధ్య కమిటీ గ్రామంలో ప్రతిరోజూ చెత్త సేకరణ,డంపింగ్ యార్డ్ నిర్వహణ పర్యవేక్షణ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దడం, మురుగు కాల్వల శుభ్రత స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలు.2) పర్యావరణ పరిరక్షణ కమిటీ గ్రామంలో మొక్కలు నాటడం,వన మహోత్సవం నిర్వహణ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన, జలవనరుల సంరక్షణ హరితహారం లక్ష్యాల సాధనకు కృషి 3)ఇతర పనుల కమిటీ ఉపాధి హామీ పనులు,సీసీ రోడ్లు,డ్రైనేజీ పనుల పర్యవేక్షణ ప్రభుత్వ పథకాల అమలులో గ్రామపంచాయతీకి సహకారం,అత్యవసర అభివృద్ధి పనుల గుర్తింపు 4)విద్యా కమిటీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, డ్రాపౌట్స్ నివారణ.100% అక్షరాస్యత కోసం అవగాహన కార్యక్రమాలు,మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పర్యవేక్షణ 5)వైద్య కమిటీ ఆరోగ్య ఉప కేంద్రం పనితీరు పర్యవేక్షణ,వ్యాక్సినేషన్ డ్రైవ్‌ల నిర్వహణ,సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు, వైద్య శిబిరాల ఏర్పాటు,గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ 6) మంచినీటి కమిటీ మరియు వీధి దీపాల కమిటీ మిషన్ భగీరథ నీటి సరఫరా, గ్రామంలోని వాటర్ ట్యాంకుల నిర్వహణ,నీటి కాలుష్య నివారణ, వృథా కాకుండా చూడడం,వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు,గ్రామంలోని అన్ని వీధి దీపాల నిర్వహణ, మరమ్మతులు,విద్యుత్ ఆదా కోసం ఎల్ఈడి దీపాల ఏర్పాటు పర్యవేక్షణ,కొత్త కాలనీలకు వీధి దీపాల విస్తరణ ప్రతిపాదనలు. మల్లేశం,అంజయ్య,ఎల్మ అంజమ్మకాంత,కిరణ్ కుమార్,మదన్ మోహన్,గ్రామపంచాయతీ సిబ్బంది,,గ్రామ ప్రజలు,, పాల్గొన్నారు.

## కవితక్క నూతన పార్టీ సభకు తరలి వెళ్లిన నాయకులు



**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.** మునీరాబాద్ లోని ఒక ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో కల్వకుంట కవిత కొత్త పార్టీ ప్రకటిస్తూన్నా సందర్భం గా వేములవాడ నుండి ఆ పార్టీకి సంబంధించిన వేములవాడ ఇం చార్జ్ తోట కనకయ్య ఆధ్వర్యంలో 45 మంది తరలి వెళ్ళినారు తోట కనకయ్య మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ కు ప్రత్యామ్నాయంగా ప్రజలకు నూ తన పార్టీ అవసరము ఉన్నది అని పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొర కు కల్వకుంట్ల కవితక్క నూతన పార్టీని ప్రారంభిస్తున్నదని మేము వెళ్ళుచున్నాము మా పార్టీ మేని ఫెస్టోలో పేదవారికి కనీస అవసరలు అయిన విద్యా వైద్యముపేద వారికీ పరిశుభ్రమైన తాగునీరు రై తులు కు సాగునీరు నివసించేం దుకు ఇల్లు ప్రతి పేదవాడు పొందే హక్కు ఉందనిమానాయకురాలు ఈ హామీలను నెరవేరుస్తుంది అన్నారు సభలో కవితక్క మాట్లాడిన మా టలను టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పరిణతి లేని రాజకీయంగా పరిణతి లేనివాడని అన్నారు తెలంగాణ రాష్ట్ర సేన (టి ఆర్ ఎస్) అధ్యక్షు రాలు కవిత మాట్లా డుచుబి ఆర్ ఎస్ కలలో కూడా అధికారంలోకి రాలేదని అధికారంలోఉన్నప్పుడు ఎవరిని దగ్గరికి రానియ్యవారు ఈ రోజున ప్రజల మధ్యలో వచ్చి కూని రాగాలు తీస్తే నమ్మేవారు ఎ వరు లేరని అన్నారు రని కులాలకు అతీతంగా మతాలకతీతంగా చేరాతీస్తారని బడుగు బలహీన వర్గాల కొరకే ఆమె తన జీవితాన్ని కొత్త పార్టీకి తెలంగాణ రాష్ట్ర సేన ఏర్పాటు చేసి ఈ రోజు నుండి ప్ర జల్లో ఉంటూప్రజల సమ స్యలపై పోరాడుతుందని మేమందరం ఆమె వెంట ఉండి ప్రజా స మస్యల కొరకు పోరాడుతామని అన్నారు

# రాయికల్‌లో విచ్చలవిడిగా మట్కా జూదం

- రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలు
- పట్టణ శివారు ప్రాంతంలో జోరుగా కొనసాగుతున్న జూదం దందా
- మట్కా జూదాన్ని అధికారులు అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి..



**రాయికల్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలో సాగుతున్న మట్కా జూదం అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తోంది. రోజు సమయాలు చూసుకుని రెండు అంకెల రూపాయల తో ప్రారంభమయ్యే ఈ మట్కా జూదం ప్రస్తుతం పెద్ద మొత్తాలకు చేరుకున్నట్లు సమాచారం. రహస్యంగా నిర్వహిస్తున్న ఈ వ్యవహారంలో పలువురు ఏజెంట్లు చురుకుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.మట్కా చీట్లు రాయిస్తూ నిరుద్యోగ యువకులను ఏజెంట్లుగా మార్చి విస్తృత స్థాయిలో ఈ దందా సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బు వస్తుందని ఆశ చూపిస్తూ యువతను ఈ జూదం వైపు మళ్లిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చాలామంది అప్పుల పాలై కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారు.రాయికల్ పట్టణంతో పాటు సమీప గ్రామాలు, పక్క మండలాల్లో కూడా ఈ మట్కా జూదం విస్తరిస్తోందని సమాచారం. రోజంతా గుట్టు చప్పుడు కాకుండా నడిచే ఈ వ్యవహారం రాత్రి వేళల్లో మరింత ఉధృతంగా సాగుతోందని స్థానికులు చెబుతున్నారు. కొందరు ప్రముఖుల అండదండలతోనే ఈ దందా కొనసాగుతోందన్న ప్రచారం కూడా ఉంది.మహారాష్ట్ర సరిహద్దుకు సమీప ప్రాంతం కావడంతో అక్కడి నంబర్ల ఆధారంగా ఇక్కడ మట్కా నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. గ్రామాల్లో నంబర్లు రాసి, ఫోన్ ద్వారా వివరాలు చేరవేస్తున్నట్లు చెబుతున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. మట్కా జూదం కారణంగా యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రాయికల్ ప్రాంతంలో మట్కా జూదాన్ని పూర్తిగా అరికట్టి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తాటిపల్లిలో ఈత వనం దగ్ధం

**జగిత్యాల రూరల్ ,ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని పెద్దయ్య చెరువు సమీపంలో ఉన్న ఈత వనంలో శనివారం మంటలు చెలరేగి భారీ నష్టం సంభవించింది.కోటగిరి తిరుపతి గౌడ్ , కంచి తిరుపతి లకు చెందిన ఈత వనంలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు 60 వరకు ఈత చెట్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈత వనమే తమకు ప్రధాన జీవనోపాధి అని, ఇప్పుడు అది కాలిబూడిద కావడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వారు కన్నీటిపర్యంతమయ్యారుఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ తమను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి అండగా నిలవాలని కోరుతున్నారు.

## సీఐగా కే. లక్ష్మినారాయణ బాధ్యతలు స్వీకరణ




**కోరుట్ల ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:**కోరుట్ల పట్టణంలో పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా కే. లక్ష్మినారాయణ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన సాధారణ కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

**- ప్రజలకు సేవే లక్ష్యం – సీఐ లక్ష్మినారాయణ**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ లక్ష్మినారాయణ మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం అందించడం, శాంతి భద్రతలు కాపాడటం తమ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. పోలీస్ ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందించేలా పనిచేస్తామని, ప్రజలు ఏ సమస్యలైనా నేరుగా తమను సంప్రదించవచ్చని సూచించారు.

**- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

పట్టణంలో జరుగుతున్న చోరీలు, గంజాయి, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా యువతను తప్పుదారిలోకి వెళ్లకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ట్రాఫిక్, చట్టవ్యవస్థపై కట్టుదిట్టమైన చర్యలు**

ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక డ్రైవ్స్ చేపడతామని చెప్పారు. హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

**- ప్రజల సహకారం అవసరం**

పోలీసు శాఖ ఒక్కటే కాదు, ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యమని సీఐ పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.

**- అధికారుల శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది సీఐ లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన




**కొడిమ్యాల, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** మండలంలోని గంగారాం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వినోద్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత, సఖి సిబ్బంది బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 ప్రకారం 18 లోపు బాలికలకు, 21 లోపు బాలురకు వివాహం నేరమని, దీనికి జైలు శిక్ష, జరిమానా ఉంటాయని, బాల్య వివాహాల వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని,పిల్లల రక్షణ కోసం 1098, 100, 112, 181 నంబర్లను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా వాసవి మాత జయంతి

**ఎండపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:** వాసవి మాత జయంతిని అధికారిక పండుగా ప్రకటిస్తూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి,కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల, ఆర్యవైశ్యులకు శుభ పరిణామం అని అలాగే ప్రతి సంవత్సరం వాసవి మాత జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నారు, ఈ సందర్భంగా తెలంగాణలోని ఆర్యవైశ్యుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ,తెలంగాణ ప్రభుత్వానికి పేద ఆర్యవైశ్య కుటుంబాల వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా,తో పాటు పలువురు ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం వాసవి మాత జయంతిని పండగల అధికారికంగా నిర్వహించే నిర్ణయం పట్ల ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించేదిగా ఉందని. తెలిపారు,

## రైతులు వాణిజ్య పంటల వైపు మళ్లాలి



**భీమారం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

బీమారం మండలంలోని ఈదుల లింగంపేట, దేశాయిపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రేడ్ఏ వరికి రూ.2389 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి ఆయిల్ ఫామ్ వంటి వాణిజ్య పంటల సాగు వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల కోతుల బెడద, అకాల వర్షాల సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధ వినోద్ కుమార్, భీమరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎమ్మార్వో రవి కిరణ్,ఎంపీడీవో నీరజ, దేశాయిపేట సర్పంచ్ ఇట్టేడి రాజారెడ్డి, ఈదులలింగంపేట్ సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి, రైతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈత సరదా విషాదం కాకూడదు

**మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి**



**మేడిపల్లి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**

వేసవికాలం నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత కోసం చెరువులు, బావులు, కాలువల వద్దకు అజాగ్రత్తగా వెళ్లే అవకాశాలు పెరిగాయని మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈత సరదా ప్రమాదంగా మారి ప్రాణనష్టం కలిగించే పరిస్థితులు ఏర్పడవచ్చని హెచ్చరించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో మైకులు, డప్పు చాటింపుల ద్వారా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, అలాగే ఈత సమయంలో తల్లి, అనుమానాస్పద వ్యక్తులతో లేదా ఆకతాయిలతో స్నేహం చేయకుండా పిల్లలను హెచ్చరించాలని, వేసవి సెలవుల్లో పుస్తక పఠనం, క్రీడలపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని కోరారు.గ్రామంలోని ముఖ్యమైన చౌరస్తాలలో ప్రమాద హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పిల్లల ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సూరమ్మ ప్రాజెక్టు పనులపై సమీక్ష



**కథలాపూర్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం కలికోటలో నిర్మాణంలో ఉన్న సూరమ్మ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని పరిశీలిస్తూ అధికారులతో వివరణలు తెలుసుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఎడమ, కుడి కాలువల పనులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు త్వరితగతిన నీటి అందుబాటు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే పరిసర గ్రామాలకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈ, డీఈ, ఈఈ, ఏఈఈ, ఇరిగేషన్ అధికారులు, నాయకులు ఉన్నారు.

## జనగణన స్వీయ నమోదుపై అవగాహన

**కొడిమ్యాల, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):**జనగణన-2027లో భాగంగా స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) విధానంపై మండలంలోని సర్పంచ్‌లకు అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ నరేష్ ఆధ్వర్యంలో, ఎంపీడీఓ స్వరూప సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో అధికారులు స్వీయ నమోదు విధానం, ప్రాముఖ్యతపై వివరించారు. ప్రజలు మొబైల్ ఫోన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in□ వెబ్‌సైట్‌లో ఈ సేవ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం స్వీయ నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపి ఎస్ఓ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తహశీల్దార్ రామచందర్ కి సన్మానం

**మల్లాపూర్ మండలం ప్రజా జ్యోతి ఏప్రిల్ 25:**



మల్లాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ రామచందర్ ని సీనియర్ నాయకులు ఎల్మా కమలాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాజేష్, అశోక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఈఓపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**బీర్ పూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యదర్శి (సీఈఓ) అయ్యోరి తిరుపతి ప్రవర్తనపై బీర్ పూర్ గ్రామానికి చెందిన రైతు చీర్నెని నరేష్ శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. బీర్ పూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న తరుణంలో, కొనుగోలు వివరాల కోసం నరేష్ సీఈఓ తిరుపతిని సంప్రదించారు. అయితే, సీఈఓ బాధ్యతారాహిత్యంగా సమాధానమిస్తూ.. "నీకు ఎవరు చెప్పారో వారినే అడుగు..నా ఇష్టం వచ్చిన వారికే చెబుతాను, నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ దురుసుగా ప్రవర్తించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, "నీ ధాన్యం నేను కొనుగోలు చేయను" అని బెదిరింపు ధోరణిలో మాట్లాడారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు సేవ చేయాల్సిన అధికారి ఇలా అహంకారంతో వ్యవహరించడంపై రైతు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సదరు సీఈఓపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

## మేడిపల్లిలో హిందూ సమ్మేళనం

**మేడిపల్లి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం శనివారం రోజు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం, గోపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమ్మేళనంలో సనాతన ధర్మ విలువలు, హిందూ ధర్మ గొప్పతనం, జాతీయ భావాలు ఉట్టిపడేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన చార్యులు మాట్లాడుతూ ప్రపంచ ప్రాచీనమైన హిందూ ధర్మ మహత్యం, సనాతన ధర్మ పరంపర, ధర్మ విలువలు గురించి విశదంగా వివరించారు.అలాగే గోల్కొండ నాగరాజ్ జాతీయ భావాలను ప్రేరేపించేలా ప్రసంగించి, దేశభక్తి సందేశాన్ని అందించారు. శ్రీమతి మచ్చ జ్యోష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా రక్షణ, కుటుంబ విలువలు, సంస్కృతి పరిరక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు భారీగా పాల్గొని సమ్మేళనాన్ని ఘన విజయంగా నిలిపారు.



# బీర్ పూర్‌లో తప్పని ప్రమాదాలు

**బీర్ పూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాదకరమైన మూలమలుపు మరో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టింది. జన్నారం నుండి జగిత్యాల వెళ్తున్న బస్సు, బీర్ పూర్ మండల కేంద్రంలోని ఇరుకు రోడ్డు వద్ద మూలమలుపు తిరుగుతుండగా చీర్నేని బుచ్చన్న అనే వ్యక్తికి తీవ్ర యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



**అభివృద్ధికి నోచుకోని బీర్ పూర్:** మండల కేంద్రంగా మారినా బీర్ పూర్ అభివృద్ధిలో మాత్రం వెనుకబడే ఉంది. ముఖ్యంగా ఇక్కడి ఇరుకు రోడ్లు వాహనదారులకు, పాదచారులకు యమపాశాలుగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎన్నాళ్లుగానో మొరపెట్టుకుంటున్నారు.

**కలగానే మిగిలిన డబుల్ రోడ్డు:** "ఇది మండలమా? లేక పల్లెటూరా?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల డబుల్ రోడ్డు నిర్మాణం ఎప్పటికీ నెరవేరని కలగానే మిగిలిపోతోందని వాపోతున్నారు. ఇరుకు రోడ్ల కారణంగా వరుసగా జరుగుతున్న ప్రమాదాలను చూసైనా పాలకులు స్పందించాలని, తక్షణమే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు పోలీస్ ల విరాళాలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి-):** అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు విశేష సహాయం అందింది. తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సెల్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి రూ.10,000 చెక్కును అందజేశారు. అలాగే టి జి ఎస్ పి 17వ బెటాలియన్, సిరిసిల్లకు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ జే.రామ్‌దాస్ రూ.5,000 సహాయం అందించారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపుతూ



ఫౌండేషన్‌కు తమ వంతు సహాయం అందించిన ఈ ఇద్దరు అధికారులకు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## కలెక్టరేట్ ఎదుట ఎ బి వి పి నిరాహార దీక్ష



**కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి )**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ ముందు నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ బి వి పి జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ, పేద మరియు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు రూపొందించిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ చర్యలను ఎ బి వి పి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రైవేట్ కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని, కోర్టు పలుమార్లు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో విద్యార్థుల వద్ద నుంచే ఫీజులు వసూలు చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఇది పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నంలో భాగమని విమర్శించారు.ఈ పథకం ద్వారా లక్షలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, లా వంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, ప్రస్తుతం ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని, సుమారు రూ.10,000 కోట్ల బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను మోసం చేస్తోందని ఆరోపించారు.విద్యపై ప్రభుత్వం పెట్టే ఖర్చు మానవ వనరుల అభివృద్ధికి పెట్టుబడి అని, దీన్ని ఉచిత పథకంగా చూడకూడదని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి పథకాన్ని కొనసాగించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎ బి వి పి రాష్ట్ర, జిల్లా నాయకులు గోస్కుల అజయ్, భామండ్ల నందు, యోగేష్, మురళి, శ్రీపతి వంశీ, నాగరాజు, విగ్నేష్, విష్ణు, నితీష్, శ్రీ వర్ధన్, ఆకాష్, శివ, మనోజ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మొరం మాఫియాకు షాక్..

# రెండు టిప్పర్లు సీజ్

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి:** అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను కరీంనగర్ రూరల్ పోలీసులు శనివారం పట్టుకుని సీజ్ చేశారు.కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులోని తెనాలి ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మొరాన్ని కరీంనగర్‌కు తరలిస్తుండగా తీగలగుట్టపల్లి గ్రామ సమీపంలో పోలీసులు వాహనాలను అడ్డుకున్నారు.రెండు టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి,లారీ యజమాని, ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.అనంతరం తదుపరి చర్యల కోసం కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి, మొరం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## కరీంనగర్‌లో మహిళ ఆత్మహత్య



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 25,ప్రజా జ్యోతి :** బ్రతుకుతెరువు కోసం ఒరిస్సా నుంచి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూరు గ్రామానికి వచ్చిన 23 ఏళ్ల కూలి మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న ఒరిస్సా చెందిన మహిళ ఆమె కొద్ది రోజులుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం.ఈ నెల 23న తన నివాస గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర**

## మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న



**మంథని, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మండలంలోని విలోచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కొండ ప్రేమలత రవీందర్ తో కలిసి ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న శుక్రవారం ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎరుకల ప్రవీణ్, పర్వవేణి మోహన్, కోరవేన రవి కుమార్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ విప్ ను కలిసిన సంఘ ప్రతినిధులు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** శివపల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావును తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ (టీజీహెచ్ఎంఏ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.



ప్రస్తుతం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని పేర్కొంటూ, ఉప విద్యాధికారులు (డీవైఈఓలు), డైట్ లెక్చరర్లు, జూనియర్ కాలేజ్ లెక్చరర్లు, బీఈడ్ కాలేజీ లెక్చరర్లు, అలాగే ఎస్ఐఈటీ, ఎస్సీఈఆర్టీ వంటి కీలక సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సంఘం కోరింది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన అనుకూల ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా, బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసిన నేపథ్యంలో ముందుగా బదిలీలు, అనంతరం పదోన్నతులు అనే క్రమంలో సమగ్ర షెడ్యూల్ విడుదల చేయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలని సంఘ ప్రతినిధులు కోరారు.ఈ విషయాలపై ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సానుకూలంగా స్పందిస్తూ, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అనుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి టీజీహెచ్ఎంఏ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్, ముఖ్య సలహాదారు డా. పర్వతి సత్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు పల్లెపాటి వేణుగోపాలరావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చొప్పదండి శ్రీనివాస్, ఎర్రోజు రఘునందన చారి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

**ముస్తాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి ):**చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన కొప్పు పద్మ, ఈర్గి రేఖలకు ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామంలో సంతోషకర వాతావరణంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మేనా ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆస రంజిత్ కుమార్, వార్డ్ మెంబర్స్ గున్నాల వెంకటస్వామి గౌడ్, గున్నాల రేఖ వెంకటస్వామి గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొప్పు రమేష్, ఒన్నజీపేట హరీష్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెడ్ల కొండల్ రెడ్డి, చల్లపల్లి కొండల్ రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు: మూడు రోజుల జైలు శిక్ష

**సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి లారీ నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాతల వెంకట్రావు మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అనంతరం అతన్ని సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరుపరిచారు.

విచారణ అనంతరం న్యాయమూర్తి రూ.1000 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. తరువాత నిందితుడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని తెలిపారు.

# ఏఐ, రోబోటిక్స్ వేసవి శిబిరం ప్రారంభం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** :\ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లాలో కంప్యూటర్ విద్య, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్‌పై జిల్లా స్థాయి వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి జి. శారద ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆల్ ఫోర్స్ హై స్కూల్‌లో ప్రారంభమైంది.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా దశలవారీగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 351 మంది విద్యార్థులు నమోదు చేసుకోవడం వారి ఆసక్తి, చైతన్యానికి నిదర్శనమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మండలాల వారీగా నమోదు వివరాలు ఇలా ఉన్నాయి: సుల్తానాబాద్‌లో 84 మంది, పెద్దపల్లిలో 109 మంది, రామగుండంలో 80 మంది, మంథనిలో 78 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.టిఫైబర్ సంస్థ, 'సూపర్ టీచర్' భాగస్వామ్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఏ. రాజయ్య తెలిపారు. ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, ఏఐ భావనలు, రోబోటిక్స్‌లో ఆచరణాత్మక శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యమన్నారు.




ప్రతి మునిసిపాలిటీ పరిధిలో వారం రోజుల పాటు ఈ శిబిరాలు నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం మంథనిలో ఏప్రిల్ 27 నుంచి, రామగుండంలో మే 4 నుంచి, పెద్దపల్లిలో మే 11 నుంచి, సుల్తానాబాద్‌లో మే 18 నుంచి 23 వరకు తరగతులు జరుగనున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు జె.ఎస్. రాహుల్, ఎన్. ధీరజ్, వి. వరుణ్, ప్రధానోపాధ్యాయులు ఎస్. రత్నాకర్ రెడ్డి, టి. దివాకర్, డిఆర్పిలు రవీందర్, కృష్ణారెడ్డి, సీఆర్పీలు సదానందం, రామచంద్రం, మంజుల, ప్రిన్సిపాల్ సత్యం తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.

# రాజన్న కోడెల గోశాలకు.. పశుగ్రాసం అందజేసిన ఏఎస్ఐ దేవేందర్ రెడ్డి

**గంభీరావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి);-** ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా, ప్రసిద్ధి చెందిన.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని, కోడెల గోశాలకు.. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా నిధులు నిర్వర్తిస్తున్న దేవేందర్ రెడ్డి 340 కట్టల పశుగ్రాసాన్ని.. శనివారం రోజున రెండు డీసీఎంలు, ఒక ట్రాక్టర్ ద్వారా అందజేశారు. ముస్తాబాద్ మండలం, చికోడు గ్రామానికి చెందిన, దేవేందర్ రెడ్డి, తన వ్యవ




సాయ పొలంలోని.. పశుగ్రాసాన్ని రాజన్న ఆలయంలో ని గోశాలకు విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు.



# కవిత కొత్త పార్టీ సభకు తరలి వెళ్లిన ఎల్లారెడ్డిపేట నాయకులు.

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్తగా రాజకీయ పార్టీ ఆవిర్భాగ్యబోతున్న సందర్భంగా మేడ్చల్ జిల్లా అద్వైత కన్వెన్షన్ ముషీరాబాద్ లో ప్రకటించబోతున్న నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండలం నుండి జాగృతి జిల్లా నాయకులు వర్గ సతీష్ మండల ఇంచార్జి కదిర భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తుగా బయలుదేరి వెళ్లారు. జిల్లా ఇన్చార్జ్ సతీష్ మండల ఇన్చార్జి కదిరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ముషీరాబాద్ లో జరగబోయే సభకు మొత్తం 33 జిల్లాల నుండి అన్ని వర్గాల ప్రజలు మహిళలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు త్వరలో ప్రకటించబోయే పార్టీకి ప్రశ్నించు, పోరాడు, పరిష్కరించు, నినాదంతో ముందుకు వెళ్తామని కొత్తగా ప్రకటించిన "తెలంగాణ రాష్ట్ర సేన పార్టీని" గ్రామీణ నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటం ద్వారా ప్రజల్లో ముందుంటుందని ఎల్లారెడ్డిపేట ఇంచార్జ్ కదిర భాస్కర్ అన్నారు.



# పోల్సాని సునీల్ రావుకు సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. తారుపల్లి గ్రామానికి చెందిన. పోల్సాని సునీల్ రావుకు. హ్యూమన్ రైట్స్ జిల్లా జెంట్ సెక్రటరీగా .సంస్థ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్. తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అమృతల. ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్. నియామక పత్రాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేస్తూ .శాలువలతో ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా పోల్సాని సునీల్ రావు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తమ వంతు కృషి చేస్తా అన్నారు .మూర్తి .ఆరీఫ్. శాంత .శారద. మహేందర్ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్టీసీ జేఏసీ నేతల పాలాభిషేకం

**మంథని, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** తమ న్యాయపరమైన తిరుమలలో పరిష్కరించడం హర్షదయకమని మంథని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినందుకు చర్చల్లో పాల్గొన్న మంత్రుల కమిటీకి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 3 రోజుల సమ్మె లోమంథని డిపో కార్మికులకు సహకరించిన మీడియా మిత్రులకుఅందరికి ధన్యవాదలు తెలిపారు.కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కేకేరెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలి

- జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలి
- ఆన్‌లైన్‌లో 'స్వీయ గణన' చేసుకునే అవకాశం
- వేములవాడ తహశీల్దార్ జయంత్ కుమార్




**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.** దేశాభివృద్ధికి పునాది అయిన జనాభా లెక్కల నమోదు జనగణన కార్యక్రమానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని వేములవాడ తహశీల్దార్ జయంత్ కుమార్ కోరారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జనాభా గణన ప్రాముఖ్యతను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన వివరించారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే స్వీయ గణన సౌకర్యం అందుబాటులో ఉందని తహశీల్దార్ తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు తమ పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. https://se.census.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేయడం వల్ల సమయం ఆదా అవుతుందని ఆయన సూచించారు. కుటుంబ వివరాలు, ఫోన్ నంబర్, జిల్లా, గ్రామం/పట్టణం మరియు పిన్ కోడ్ వంటి వివరాలతో పాటు ఇంటి సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని, ఇంటి వద్ద లొకేషన్ ఆన్ చేసి, సంబంధిత స్థలంలో రెడ్ మార్క్ చేసిన తర్వాత సబ్మిట్ చేయాలని వివరించారు. నమోదు పూర్తయ్యాక వచ్చే 'SE ID' నంబర్‌ను భద్రపరుచుకోవాలని, ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఐడీని చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని తెలిపారు. జనాభా లెక్కల వల్ల రేషన్ కార్డులు తొలగిపోతాయని లేదా ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని వస్తున్న వదంతులను నమ్మవద్దని తహశీల్దార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలన్నా, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించాలన్నా జనాభా లెక్కలు అత్యంత కీలకమని అన్నారు. ఇది మన అభివృద్ధికి పునాది అని, ప్రతి ఒక్కరూ అవగాహనతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## జమ్మికుంటలో సెన్సెస్-2027 శిక్షణ తరగతులు

**జమ్మికుంట,ఏప్రిల్25 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెన్సెస్2027 గృహ గణన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రూరల్ ప్రాంతాలకు చెందిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. మండల విద్యాధికారి హేమలత హాజరై గృహ గణనలో పాటించాల్సిన విధానాలు, అవగాహన కల్పించారు. సెన్సెస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.



## నేడే కవిత కొత్త పార్టీ..

**గంభీరావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండలం నుండి జాగృతి నాయకులు కూర సురేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున ముషీరాబాద్ సభ కు గంభీరావుపేట మండలం నుండి భారీ ఎత్తున మహిళలు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కూర సురేష్ మాట్లాడుతూ ముషీరాబాద్ లో జరగబోయే సభకు పెద్ద మొత్తంలో 33 జిల్లాల నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా లో, అన్ని వర్గాల ప్రజలకు మహిళలు, స్వచ్ఛందంగా తరలివస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, తెలంగాణలో జాగృతి నాయకురాలు ప్రశ్నించు"పోరాడు"పరిష్కరించు"అనే నిదానంతో వెళుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ గా ఎదుగుతున్న తరుణంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## హనుమాన్ విగ్రహ స్థాపనపై చర్చ...



**కొనరావుపేట, ఏప్రిల్.25(ప్రజా జ్యోతి)**కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు, గ్రామస్తులతో కలిసి సమావేశమై కీలక విషయాలపై చర్చించారు. కోదండ రామస్వామి ఆలయం పైభాగంలో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామంలోని కుల సంఘాల నాయకులతో కలిసి సమగ్రంగా చర్చించారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మాజీ గవర్నర్ సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదాతపై ప్రభుత్వానికి కక్షెందుకు



**గంగాధర ఏప్రిల్ 25: (ప్రజా జ్యోతి)** మండలంలోని గట్టుబూత్కూరు గ్రామంలో శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించారు. అక్కడున్న రైతన్నలతో రవిశంకర్ ముచ్చటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు 'తూ తూ మంత్రం'గా సాగుతోందనే, కనీస వసతులు కూడా ఇక్కడ లేవని, పంటలు చేతికి వచ్చి, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు వేసి రోజుల తరబడి వేచి చూస్తున్నా..కాంటాలు (తూకం) సకాలంలో జరగడం లేదని రైతులు **రవిశంకర్తో వాపోయారు.**

ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ...అన్నదాతపై ప్రభుత్వం కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.పంటలకు సాగునీరు ఇవ్వకుండా లక్షల ఎకరాలను ఎండబెట్టిన ప్రభుత్వం ఇప్పుడు రైతుల చేతికి వచ్చిన కొద్దిపాటి పంటలను కూడా కొనకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.చొప్పదండి నియోజకవర్గం వ్యాప్తంగా 25 రోజులుగా, ధాన్యం కొనుగోళ్లుకేంద్రాల ప్రారంభాలతోనే సరి పెట్టారని,మిల్లర్లు అలాట్మెంట్ కాలేదని, కొనుగోళ్లు కరువు కాంటా వేసేది లేదు. వడ్లు కొనేది లేదు, అన్నారు. సన్నాల కొనుగోళ్లూ సున్నానని,సకాలంలో ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్ల మిల్లర్లు, దళారుల చేతిలో రైతులు నష్టపోతున్నారని,మద్దతు ధర దేవుడెరుగు.ఇప్పటివరకు ప్రభుత్వంఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారి హయాంలో, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు నీరందించి,భూమికి బరువయ్యే పంట పండించిన, కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేసి, వారం రోజులోపు డబ్బులు రైతుల ఖాతా లోకి జమ చేశామని గుర్తు చేసారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు చేపట్టాలని, తప్ప పాలు

## జనాభా లెక్కల నమోదుపై అవగాహన సదస్సు



**గంభీరావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి);**దేశ వ్యాప్తంగా చేపడుతున్న జనాగణన జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలని అలాగే స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. తహశీల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిమాట్లాడుతూ. మన గ్రామం,మన రాష్ట్రం,మన దేశం,అభివృద్ధి చెందాలంటే ముందుగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమంవిజయవంతంగా పూర్తి కావాలని అలా పూర్తి కావాలి అంటే ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనకు సహకరించాలని కోరారు.దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల నమోదుకు ప్రజలుసహకరించాలన్నారు.మీ కుటుంబ వివరాలు, ఫోన్నంబర్,జిల్లా,పట్టణం,గ్రామం,పిన్ కోడ్, వివరాలతో పాటు మీ ఇంటి వివరాలు,ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని అలాగే ఇంటి వద్ద లొకేషన్ ఆన్ చేసి అ స్థలంలో రెడ్ మార్క్ చేసిన అనంతరం సబ్మిట్ చేయాలని ఆ తర్వాత మీకు ఒక ఐడి నంబర్ వస్తుందని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఎస్ ఈ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్ ఎం పి ఓ సుధాకర్ ఎస్సై అనిల్ కుమార్, ఆర్ ఐ లు ప్రశాంత్ సత్యనారాయణ లతోపాటు మండలానికి చెందిన సర్పంచులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తుల సహకారం

**వీణవంక, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా వీణవంక గ్రామంలోని వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పున్నమి జాతర బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ పవిత్ర వేడుకలకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్నారు. స్వగ్రామం వీణవంకకు చెందిన యూప్ టీవీ సీఈఓ ఉదయ్ నందన్ రెడ్డి, తన గ్రామ దైవంపై భక్తిని చాటుకుంటూ ₹ 50,000 విరాళాన్ని తన అనుచరుల ద్వారా ఆలయ అర్చకులు సతీష్ శర్మకు అందజేశారు.అలాగే, దీర్ఘకాలంగా శిథిలావస్థలో ఉన్న ఆలయ కోనేరు పునరుద్ధరణ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌తో సంప్రదింపులు జరిపి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న చర్యలు గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగిస్తున్నాయి.ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ స్వామి సేవలో భాగస్వాములై బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



## మృతుడి కుటుంబానికి సర్పంచ్ చేయూత

**సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి బుడగ జంగం కాలనీలో నివాసం ఉంటున్న పస్తం ఎల్లయ్య మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ నామని రాజి రెడ్డి తమ వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పిన సర్పంచ్, వారికి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామపంచాయతీ తరపున ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పొన్నం మణికాంత్, వార్డు సభ్యులు గుర్రం రమేష్, తూర్పాటి శ్రావణి, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

## తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి



**సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ నామని రాజిరెడ్డి తెలిపారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ తాగునీటి సరఫరా పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగవ కళాశాల దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**జిల్లెళ్ళ గ్రామంలో స్థాపించబడిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల యొక్క నాలుగవ కళాశాల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ శ్రీ గీతే మహేష్ బాబాసాహెబ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తను కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తాను కూడా బి. యస్సీ వ్యవసాయ విద్యను 2016 సంవత్సరంలో పూర్తి చేశారని, వ్యవసాయ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన తను పూణేలోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో చదువు పూర్తి చేశారని, అప్పుడే కళాశాలలో ప్రొఫెసర్స్ మరియు సీనియర్స్ ఎక్కువగా ప్రోత్సాహం అందించడం వల్లనే తను IPS సాధించానని తెలిపారు. కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న సమయంలోనే జీవితంలో సాధించే ఆశయం కోసం ఒక ప్రణాళిక వేసుకోవాలని, క్రమశిక్షణతో చదవి మంచి స్థాయిలో ఉండాలని , ఏ విద్యార్థికి అయినా సహాయం కావాలి అనుకుంటే తను ముందు ఉంటానని తెలిపారు. గౌరవ అతిధులుగా జిల్లా సహాయ వ్యవసాయ అధికారి శ్రీ పి. ప్రదీప్ మాట్లాడుతూ తను చదువుకున్న సమయంలో సరైన సదుపాయాలు లేవని, ఇప్పటి విద్యార్థులు అన్ని సదుపాయాలు ఉన్నాయని వాటికి సక్రమంగా వినియోగించుకుని జీవితంలో ముందుకు ఎదగాలని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. K. B. సునీతా దేవి కళాశాల యొక్క విజయాలు మరియు రాబోయే రోజుల్లో చేయవలసిన ప్రణాళికలు తెలిపారు. తర్వాత కళాశాల అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ గారు కళాశాలలో విద్యార్థులు ఉన్నతంగా చదివి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. అలాగే కార్యక్రమంకి విచ్చేసిన ముఖ్య అధితులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం డా. పి.మధుకర్ రావు OISA, వ్యాఖ్యాతగా డా. ప్రియ దర్శిని ఇవ్వగా , డా. వెంకట్రామ్ గారు కార్యక్రమానికి హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమం హుషారుగా, సందడిగా ముగిసింది.

# ఆలయ అభివృద్ధికి భక్తుడి విరాళం



**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజా-జ్యోతి.** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాల కోసం భక్తుడు విరాళం అందజేశారు.హైదరాబాద్‌లోనియూసుఫ్‌గూడకు చెందిన దండి శ్రీనివాసరావు పూజితదంపతులురూ.1,00,116/ ను ఆలయ అభివృద్ధి నిధికి విరాళంగా సమర్పించారు.ఈ విరాళాన్ని దేవస్థానం ఏఈఓ జి. అశోక్ కుమార్ అందజేశారు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీస్సులు అందజేశారు



# సీఎం చిత్రపటానికి ఆర్యవైశ్యుల పాలాభిషేకం

**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రామగిరి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలను తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు ముస్త్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, తమ కులదైవమైన వాసవి మాత జయంతిని అధికారికంగా గుర్తించడం ఆర్యవైశ్య సమాజానికి గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా సమాజ అభివృద్ధికి మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. శ్రీనివాస్, రవికంటి పాల్గొన్నారు.

# సత్యనారాయణకు కీలక పదవి – కిష్టంపేటలో సంబరాల సందడి

**వీణవంక, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి )**వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన వావినీల సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన సత్యనారాయణ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామంలో సంబరాలు వెల్లివిరిశాయి. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు టపాసులు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శాలువాతో సత్యనారాయణను సత్కరించి అభినందనలు తెలిపారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి



**మంథని, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):**విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఇంటర్ లో ఎక్కువ మార్కులు సాధించి ఎఫ్ సెట్ కు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభకనబరిచి ఉన్నత స్థాయి స్థానాలు సాధించేందుకు ఉపయుక్తమయ్యే నాణ్యమైన ఎఫ్ సెట్ అధ్యయన సామగ్రిని మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, విశ్రాంత ఉపాధ్యాయుడు దుద్దిళ్ల గణపతి ల చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత అడ్డు కావద్దని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పంచి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించారన్నారు. ఆత్మవిశ్వాసంతో చదివి పరీక్షకు సిద్ధమై మంచి ర్యాంకులు తెచ్చుకోవాలన్నారు. విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల విద్యాభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు తన పూర్తి సహకారాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక సభ్యులు నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, నాయకులు పర్షవేణ మోహన్ యాదవ్, వంగల తిరుమలేష్, జంబోజు సమ్మయ్య, ఎరుకల రమేష్ బాబు, మారుపాక నటరాజు లు పాల్గొన్నారు.

# మద్దతు ధర బోనస్ ఇవ్వాల్సి వస్తుందని వడ్లు కొనుగోలులో జాప్యం చేస్తున్నారు



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**వడ్లు కొనుగోలులో జరుగుతున్న జాప్యం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని,మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ అన్నారు. శనివారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల వేళ ఆకాశమే హద్దుగా హామీలిచ్చిన కాంగ్రెస్,అధికారంలోకి వచ్చాక రైతును నట్టేట ముంచిందని అన్నారు.అకాల వర్షాల భయంతో అల్లాడుతున్న రైతు తన పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ల కింద ఆకలి దప్పులతో పోరాడుతున్నా, సర్కార్‌కు కనీసం చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. స్వయంగా రాహుల్ గాంధీ కౌలు రైతులకు బోనస్ ఇస్తామని ఉత్తరాలు రాశారని, ఆ మాటలు ఇప్పుడు గాలిలో కలిసిపోయాయా అని అన్నారు. తెలంగాణ పదేళ్ల ప్రస్థానంలో రైతు ఎన్నడూ ఇలాంటి అగచాట్లు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కనిపిస్తుందని, స్థానిక ఎమ్మెల్యేగా తాను కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తానని ముందస్తు సమాచారం ఇచ్చినా కనీసం ఒక్క అధికారి కూడా బాధ్యతగా ఉండకపోవడం పరాకాష్ట అని,ఇది అధికారుల నిర్లక్ష్యం కంటే ప్రభుత్వ బాధ్యతారాహిత్యమేనని ఎద్దేవా చేశారు.



# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**కొనరావుపేట, ఏప్రిల్ .25(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం కమ్మరిపేట తండా ఉప సర్పంచ్ మలోతు ప్రకాష్ , కూతురు వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సర్పంచులు భూక్యా మంజుల రాజు, గుండా వెంకటేష్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య వేములవాడ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు గోపు పరశురాము, సూర్య నాయక్, రవి, సాయి మల్లేశం, భూమన్న, శివతేజ తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఏప్రిల్,25:- ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శనివారం రోజునఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎనగందుల తిరుపతి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,50,000 రూపాయల విలువ గలఎల్ ఓ సి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంచార్జీ కార్మిక శాఖాధికారిగా రఫీ బాద్యతల స్వీకరణ



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ ఏప్రిల్25 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి ఇంచార్జీ కార్మికశాఖ అధికారిగా మహమ్మద్ రఫీ బాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం రఫీ కరిం నగర్ అధికారిగా బాద్యతలు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో పెద్దపల్లి కార్మికశాఖ అధికారినిగా వ్యవహరించిన హేమలతను కార్మికశాఖ స్పేషల్ కమీషనర్ పమేళ సత్పతి సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ బాద్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ, పెండింగులో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేస్తానని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**ఎమ్మెల్యే చింతకుంట**

**ప్రజా జ్యోతి ఎలిగేడు ప్రతినిధి** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణా రావు అన్నారు ఎలిగేడు సహకార సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం మద్దతు ధర కల్పించి వరి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందన్నారు వరి కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఈ కార్యక్రమంలో సర్పంచులు వార్డు సభ్యులు

# సెలూన్‌లో ఎస్ఐ రౌడీయిజం..ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

**సీసీటీవీ వైరల్.. కఠిన చర్య తీసుకున్న పోలీస్ బాస్**



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి:**కరీంనగర్ నగరంలో ఓ సెలూన్‌లో జరిగిన ఘటన పోలీస్ శాఖలో కలకలం రేపింది.మర్యాదగా "అన్నా కూర్చో" అన్న సెలూన్ కార్మికుడిపై దురుసుగా ప్రవర్తించి చేయిచేసుకున్న కరీంనగర్ త్రీ టౌన్ ఎస్ఐ ఎన్. చైతన్య చందర్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. దుర్గమ్మగడ్డ, ఖాన్‌పురా ప్రాంతంలోని 'న్యూ ప్రజా హెయిర్ స్టైల్' సెలూన్‌లో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.షాప్ శుభ్రం చేస్తున్న కార్మికుడు పగడాల రాము (50),మర్యాదపూర్వకంగా అన్న అని పలకరించగా ఎస్ఐ ఆగ్రహంతో అసభ్య పదజాలంతో దూషించి దాడికి దిగాడు.ఈ ఘటన మొత్తం సెలూన్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో వెంటనే విచారణ చేపట్టారు. సామాన్య పౌరుడిపై దాడి చేయడం,అధికార దుర్వినియోగానికి పాల్పడటం, విధి నిర్వహణలో అనుచితంగా ప్రవర్తించడం నిర్ధారణ కావడంతో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం,రాజన్న జోన్3 డీఐజీ సిఫారసు మేరకు ఎస్ఐని సస్పెండ్ చేశారు."ఖాకీకి మచ్చ తెచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని కరీంనగర్ సీపీ స్పష్టం చేశారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు వీడ్కోలు



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి-**:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో 42 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ పొందిన హోంగార్డు అఫ్జల్ మొహమ్మద్‌కు శనివారం ఘన వీడ్కోలు పలికారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. 1984లో హోంగార్డుగా చేరిన అఫ్జల్ మొహమ్మద్ ఎం.టి డ్రైవర్‌గా విశిష్ట సేవలందించారని సీపీ కొనియాడారు.హోంగార్డుల సేవలు పోలీసు శాఖకు అమూల్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ శ్రీధర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రవి పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నాంపెల్లి లక్ష్మీనృసింహస్వామి కళ్యాణోత్సవ ఆహ్వానం



**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంకు అను బంధంగా ఉన్న దత్తత దేవాల యం శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవాలకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ఆలయఅధికారులు ఆహ్వానించారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆలయ ఈవో శ్రీమతి రమా దేవి కలిసి, స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డూ ప్రసాదం అందజేసి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇకపోతే, శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి, 28042026 మంగళవారం నుండి 02052026 శనివారం ఉత్సవాలునిర్వహించబడనున్నాయి.

ఇందులో భాగంగా వైశాఖ శుద్ధ చతుర్దశి, 30042026 గురువారం ఉదయం 10:30 గంటలకు శ్రీ భూనీలా సమేత శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా జరగనుంది.

## మౌలిక వసతుల మెరుగుదలకు సర్పంచ్ ప్రతిమ పీవీ రావు చర్యలు



**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**:మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పలు అభివృద్ధి పనులను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు. రాంనగర్‌లో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ల సమస్యను జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో 9 మీటర్ల ఎత్తు గల 8 కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు నిర్ణయించారు. పాత స్తంభాలను తొలగిస్తూ కొత్త స్తంభాల ఏర్పాటు పనులను ఆమె పరిశీలించారు. నూతన స్తంభాలకు 50 వాట్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో చెడిపోయిన బోరింగులను మరమ్మతు చేయించి ప్రజలకు మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చారు. రత్నాపూర్ లోని పల్లెవాడ,, ఎస్సీ వాడలో, రాంనగర్‌లో ఉన్న బోరింగులను మరమ్మతు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు ప్రశాంత్, రమేష్, మని తేజ, కార్యదర్శి సంతోష్, కరోబార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన కేటీఆర్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్**

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకి విచ్చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు. అంబేద్కర్ యొక్క స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందనీ తెలిపారు. అంబేద్కర్ చూపిన బోధించు,సమీకరించు,పోరాడు అనే మార్గంలోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

## బస్టాండ్‌లో ప్రయాణికులకు ఊరట



**వీణవంక, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని నర్సింగాపూర్ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం నాలుగు బెంచీలను ఏర్పాటు చేశారు. అమెరికాలో స్థిరపడ్డ గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కళ్యాణి దంపతులు తమ సొంత ఖర్చులతో ఈ బెంచీలను అందించారు.ఈ బెంచీలలో రెండు సురేందర్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు మోహన్ రెడ్డి జ్ఞాపకార్థంగా, మరొ రెండు కళ్యాణి తల్లి కీర్తిశేషులు కమల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. గ్రామంపై ఉన్న అనుబంధంతో, ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పత్తి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, స్వగ్రామంపై మమకారంతో ప్రయాణికుల కోసం బెంచీలు ఏర్పాటు చేసిన దాతలను గ్రామస్తుల తరఫున అభినందించారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట




**తంగళ్ళపల్లి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం,లూస్ లైన్ పోల్స్,యూనిఫామ్ సర్వీస్ లైన్ గురించి మరియు విద్యుత్ ప్రమాదాలు నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల ఆపరేషన్ డిఇ అంజయ్య,ఎడిఈ గోపీనాథ్,గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి,ఎఈ మధుకర్,గ్రామా విద్యుత్ వినియోగదారులు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## 29న ఆసుపత్రిలో పనికిరాని వస్తువులు వేలం

**డాక్టర్ డి శ్రీనివాస్.**



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల. పనికిరాని పాత.ఫర్నిచర్ ను. ఈనెల 29న. మధ్యాహ్నం రెండు గంటలకు. వేలం వెయ్యనున్నట్లు. శనివారం రోజున డాక్టర్ డి శ్రీనివాస్ తెలిపారు.ఆసక్తి కలవారు. వేలంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

# కవిత స్పీచ్ పాయింట్స్




**వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.** తెలంగాణ ప్రజలు, మేధావులు, బుద్ధిజీవులు, తెలంగాణ అభివృద్ధి కోరుకునే వారికి హృదయపూర్వక ధన్యవాదాలునా జీవితంలో ఇదొకమరుపురాని రోజు మనందరం కలుసుకొని పనిచేసే విధంగా ఆ దైవం చేసిందని నమ్ముతున్నాతెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు, అనేక రకాల కష్టాలు పడిన, రాష్ట్ర వస్తే చాలని భావించిన వాళ్లకు నమస్కారంసింగరేణి కార్మికులంటే ఇష్టం, అంతకన్నా ఆడబిడ్డలంటే ఇంకా ఇష్టం జెన్ జీ వారసులు, యూత్ కు పేరు పేరున నమస్కారంఏం జరుగుతుందని ఇవ్వాళ రాష్ట్రంలో చాలా మంది ఎదురుచూస్తున్నారు20 ఏళ్లుగా నేను, తెలంగాణ జాగృతి పోషించిన పాత్ర మీకు తెలుసుఆడబిడ్డలందరినీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా ఊరురా బతుకమ్మ కార్యక్రమం ద్వారా చేశాం

జాగృతి ఆడబిడ్డల చేతిలో కాగడ అయ్యిందిమన సంస్కృతి గురించి చెప్పుకోవటానికి బతుకమ్మ వచ్చాక బలం వచ్చింది

ఇది మా సంస్కృతిని అని బతుకమ్మ పాట ద్వారా పున పరిచయం చేసకున్నాం.తెలంగాణ ఉద్యమానికి బలమైన పునాది వేసింది మా జాగృతి ఆడబిడ్డలుకష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. కానీ మనం కలలు కన్నా తెలంగాణ రాలేదుమన కలలు ఇప్పటికీ కూడా నిజం కాలేదుకేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. సామాజిక రథ చక్రం విరిగి ముక్కలైందిఏ తరహాలో పనిచేయాలో అలా జరగలేదని చెప్పటానికి బాధగా ఉందిఇసుక దందా మీద ప్రేమతో దళితుల చావులు అయ్యాయిఫోన్ మాట్లాడాలంటే భయం. దారుణమైన నిఘా నీడలో మనం బతికాంమనం అనుకున్న తెలంగాణ రాలేదని మీకు చెబుతున్నా ఆనాడు పరిపాలించిన కుటుంబంలో భాగమైనందుకు సిగ్గుపడుతున్నా తెలంగాణ సాధించటంలో భాగమైనందుకు నా జన్మ ధన్యమైందినా తప్పులకు భాగస్వామ్యం ఉందన్న దానికి కేవలం క్షమాపణ చెబితే సరిపోదుఆ తప్పులను దిద్దుకోవటానికి కష్టపడి పనిచేయాలిఅందుకోసమే మేము తెలంగాణ రాష్ట్ర సేన గా వస్తున్నాంపోరాటాలకు రాజకీయ శక్తి, అధికారం ఉంటే ఇంకా బాగా పనిచేయవచ్చుఅందుకోసమే ఈ పార్టీ మీ ముందుకు వచ్చిందిరాజకీయ పార్టీకి రాజకీయ ఆత్మ ఉండాలి. అజెండా ఉండాలిబీఆర్ఎస్ అనే పార్టీ తెలంగాణ ఆత్మ కోల్పోయింది. అందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చిందితెలంగాణలోని మూడు కోట్ల మందికి ఒక అమ్మ లాగా పరిణితి చెందాలని అనుకుంటున్నాఅమ్మతనంతో, ఆర్ధితో పాలన జరిగినప్పుడే కష్టాలుతీరుతాయి.

రైతాంగ పోరాటం, ముల్కీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం ఇలా సాగుతూనే ఉంది. చాకలి ఐలమ్మ, గద్దరన్న, మారోజు వీరన్న సహా అనేక మంది పోరాటం చేస్తేనే ఇలా మార్పులు వచ్చాయిఅమర వీరులు, కేసీఆర్ అనేక మంది కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది సమ్మక్క సారక్క నాటి నుంచే సామాజిక పోరాటం జరిగిందికొండ లక్ష్మణ్ బాపూజీ, పాపన్న గౌడ్, పంతు నాయక్ జనార్ధన్ రావు స్ఫూర్తిని తీసుకుంటాం రాజ్యాంగ బద్దంగా రాజకీయ శక్తితో ప్రజాపోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణను సాధిస్తాంతెలంగాణ రాష్ట్ర సేన మీ ముందుకు ఊరికే రాలేదు